## కథ

-డా.కొరారి వాణీ చలపతిరావు

# నొప్పి

**"ఆ పద్మజ అడపాదడపా మన ఇంటికి రావడం, ఆవిడతో నువ్వు మాట్లాడటం నాకిష్టం లేదు. మొగుడ్ని వదిలేసిన ఆడది ఆమె. పైగా తన గద్దరితనాన్ని, పొగరుబోతుతనాన్ని మీటింగులు, సభలు, సమావేశాలు పెట్టి మరీ చాటింపు వేయించుకుంటుంది. అలాంటి ఆడదాని సహవాసం చేసిన ఆడవాళ్లెవరూ లక్షణంగా మొగుళ్లతో కాపురం చేయలేరు. ఆవిడ ప్రభావం నీ మీద పడక ముందే ఈ స్నేహానికి స్వస్తి చెప్పు" అన్నాడు సతీష్ భార్య వంక తీక్షణంగా చూస్తూ.**

ఆ మాటలు విని తనలో తనే వ్యంగ్యంగా నవ్వుకుంది వైదేహి. 'పద్మజ అంటే ఆయనకు అదోవిధమైన భయం. ఆమె కనబడగానే అప్రయత్నంగానే ఆయన భుజాలు తడుముకుంటారు. తన స్వభావాన్ని, తన సంకుచిత మనస్తత్వాన్ని ఆ స్త్రీవాది పద్మజ ఎక్కడ కనిపెట్టేస్తుందో, నా ఆడ మనసులో విప్లవాగ్నిని ఎక్కడ రగిలిస్తుందోనని భయం ఆయనకు' అని తనలో తాను అనుకుని పైకి మాత్రం "పద్మజ నా స్నేహితురాలు. నేనంటే తనకు అభిమానం. నన్ను కలిసిపోదామని వస్తూ ఉంటుంది. ఫ్రెండ్‌తో మాట్లాడటం కూడా తప్పేనా?" అంది.

"గంటలు గంటలు ఏం మాట్లాడుకుంటారు మీరు?"

"మిమ్మల్ని గురించి మాత్రం కాదులెండి."

"వదిలేసిన ఆవిడ మొగుడి గురించా?"

"పద్మజ చాలా డిగ్నిఫైడ్ లేడీ. ఎవర్నీ అనవసరంగా విమర్శించదు. ఎవరి మీదా చాడీలు చెప్పే అలవాటు ఆమెకు లేదు."

"మరి వేదికమీదకి ఎక్కి ఎందుకు మగవాళ్లను ఎప్పుడూ విమర్శిస్తుంటుంది. ఆడవాళ్లకేదో అన్యాయం జరిగిపోతున్నట్టు గొంతు చించుకుని మరీ అరుస్తుంది? ఈ సమాజంలో ఏ ఆడదాన్నీ సరిగా మొగుడితో కాపురం చేసుకోనివ్వదా?"

"అది నిజంగా కాపురమే అయితే ఎందుకు చేసుకోనివ్వదు, నిక్షేపంగా చేసుకోనిస్తుంది. అలాకాక అది నిప్పులకొలిమో, కత్తుల బోనో అయితే మాత్రం చూస్తూ ఊరుకోదు"

"ఏం చేస్తుందేం?"

"ఉద్యమిస్తుంది. తన విప్లవశంఖం వినిపిస్తుంది"

"ఎవరి గురించో ఆమెకెందుకట? లోకాన్ని ఉద్ధరించటానికి తను నడుం కట్టుకుందా?"

"అన్యాయానికి, అక్రమానికి గురైన వాళ్లలో ఆక్రోశం, ఆవేదన ఉంటాయి. తనకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదన్న తపన ఉంటుంది. అందులో నుంచే పుట్టుకొస్తాయి ఉద్యమాలు, విప్లవాలు"

"ఏం అన్యాయం జరిగిందేమిటి ఆమెకు? బహుశ ఈమె ధాటికి తట్టుకోలేక ఆమె మొగుడు ఇల్లు వదిలి పారిపోయి ఏ సన్యాసుల్లోనో కలిసిపోయి ఉంటాడు"

"చూడండి! నిజం తెలియకుండా ఎవరిమీదనయినా ఇలా నిందలు వేయకండి. ఆడవాళ్లను గురించి మాట్లాడేటప్పుడు నోటిని కాస్త అదుపులో పెట్టుకుని మర్యాదగా, గౌరవంగా మాట్లాడడం మంచిది. ఇందాక మీరు అన్నారే 'బరితెగించిన' అని. ఆ మాట పద్మజకు వర్తించదు. ఆమె భర్తకే వర్తిస్తుంది. అతనో దుర్వ్యసనాల పుట్ట. శాడిస్ట్. శారీరకంగా, మానసికంగా రోజూ భార్యను హింసించడమే గాక ఆమెను నాలుగు గోడల మధ్య బందీని చేయాలనుకున్నాడు. అతని వికృత మనస్తత్వానికి విసిగిపోయి అక్కడ బ్రతకలేక బయటకు వచ్చేసింది పద్మజ" అంది వైదేహి.

"ఓహో! అయితే తన స్టోరీ అంతా నీకు చెప్పుకుని బాధపడిందన్నమాట. ఆడదై పుట్టిన తర్వాత కాస్త సహనం, శాంతం, సర్దుకుపోయే తత్వం ఉండాలి. పంతాలకు పోయి 'మగాడి కన్నా నేనేం తక్కువ' అనే తల బిరుసుతనంతో మొగుడ్ని వదిలేసి వచ్చేయటమేనా? సమాజం ఏమనుకుంటుందోనని అయినా భయం ఉండక్కర్లా?"

"హలో.. అవన్నీ పాతకాలం భావాలు. ఇప్పుడు రోజులు మారాయి. మీరింకా ఎదగలేదేమో కానీ సమాజం కాస్త ఎదిగింది. ఇప్పుడు ఒంటరిగా కూడా తెలివిగా, ధైర్యంగా బ్రతుకుతున్న స్త్రీలను సమాజం మెచ్చుకుంటోంది. మొగుడ్ని వదిలేసిన స్త్రీలను సింగిల్ పేరెంట్లను ఎవ్వరూ చులకనగా చూడటం లేదు. 'మోడర్న్ లేడీ' అని వెన్నుతట్టి ఆమె సాహసాన్ని ప్రశంసిస్తున్నారు" అంది వైదేహి.

అహం దెబ్బతిని అవమానం కలిగింది సతీష్‌కు. దాంతో ఉక్రోషం, కోపం పొడుచుకుని వచ్చాయి.

"ఏంటే! ఈమధ్య నువ్వు మాట్లాడే ధోరణి మారిపోయిందీ! ఇదంతా ఆ పద్మజ మాటల, చేతల ప్రభావమేనా? అది మొగుడ్ని వదిలేసినట్టు నువ్వూ నన్ను వదిలేసి మరెవరినయినా తగులుకుందామనుకుంటున్నావా?" అన్నాడు.

"ఛ! ఎంత అసహ్యంగా మాట్లాడుతున్నారో తెల్సా మీరు?"

"ఉన్నమాటే అంటున్నాను. స్నేహితురాలి అడుగుజాడల్లో నడవాలని ప్రయత్నిస్తున్నట్టుగా నీ మాటలు ఉన్నాయి కాబట్టి అంటున్నాను. పదేళ్లుగా మొగుడ్ని వదిలేసి ఒంటరిగా ఉంటోంది. ఏ లింకులూ లేకుండానే ఇంకా పతివ్రతలా బ్రతుకుతున్నదంటావా? అందుకే క్యారెక్టర్ లేని ఆడవాళ్లతో స్నేహం చేయొద్దని చెప్పేది"

"మీరు చాలా ఘోరంగా మాట్లాడుతున్నారు."

"నేను మాట్లాడటం కాదు నీ మంచికోసం కూడా చెబుతున్నాను. ఫలానా సతీష్ భార్య, ఫలానా ఇంటి కోడలు ఎవరో బరితెగించిన ఆడవాళ్లతో తిరుగుతున్నదంటే నీకు నాకు మన ఇంటి గౌరవానికి కూడా మచ్చ, తలవంపులు"

"మీకూ అక్కచెల్లెళ్లు ఉన్నారు. ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మరో ఆడదాని గురించి ఇంత చీప్‌గా మాట్లాడటానికి మీకు నోరెలా వస్తోంది"

"చీప్ ఆడవాళ్ల గురించి వచ్చేది చీప్ లాంగ్వేజే. నా ఇంటి ఆడవాళ్లెవరూ ఆమెలా లేరు. నీకూ అందుకే పదే పదే చెప్పేది ఆమెతో స్నేహం చేయొద్దని"

తన ధోరణే తనదిగా పద్మజను చులకన చేసి మాట్లాడుతుంటే వైదేహికి చిరాకు వేసింది. ఇక మాట్లాడటం ఇష్టం లేక అక్కడి నుంచి వెళ్లిపోయింది. మౌనంగా వంటింట్లో తన పని తాను చేసుకుంటూ ఉంటే... ఏదో వస్తువు 'టప్'న శబ్దం చేస్తూ కింద పడినట్లయి, కిచెన్‌లో నుంచి వేగంగా బెడ్‌రూమ్‌వైపు వెళ్లి చూసింది. భర్త సతీష్ తన తలదిండు కింద నుంచి తీసి కోపంగా విసిరేసిన 'పంజరంలో పడతి' నవల అది. పద్మజ ఇచ్చింది నిన్న చదవమని.

ఇంతింత కళ్లు చేసుకుని గుడ్లురుముతూ భార్య వంక చూసి-

"ఇదిగో ఇలాంటి పుస్తకాలు చదివే నువ్విలా తయారయ్యావు. ఈ పుస్తకాన్ని నీకు అదే ఇచ్చింది కదూ... ఈసారి అది మన ఇంటికి వస్తే దాని ఎదురుగానే నాలుగూ అడిగేస్తాను. మా ఆవిడకు మీ సిద్ధాంతాలు నూరిపోయటానికే ఇక్కడికి వస్తున్నట్లయితే మరి ఇంకెప్పుడూ రావద్దు అని చెబుతాను" అని అన్నాడు వళ్లు తెలియని కోపంతో.

వైదేహి విసురుగా వెళ్లి చటుక్కున ఆ పుస్తకం చేతిలోకి తీసుకుని కళ్లకద్దుకుని వంటింటి అలమారాలో దాచుకుంది.

వెనకటి రోజుల్లో ఆడపిల్లలు చలం నవలలను చదివితే బూతు పుస్తకం చదివినంతగా భయపడుతూ పెద్దలు ఇలాగే తిట్టేవారట. అందుకని దిండు కింద దాచుకుని, క్లాసుపుస్తకాల మధ్య పెట్టుకుని రహస్యంగా చదివేవాళ్లట! ఇప్పుడు స్త్రీవాద సాహిత్యాన్ని అలా చదవాల్సిన గతి పట్టింది కాబోలు. స్త్రీ స్వేచ్ఛను, స్త్రీ సంతోషాన్ని, స్త్రీ అభ్యుదయాన్ని ఈ మగవాళ్లు ఎందుకు భరించలేరో,

## మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ఎందుకు సహించలేరో? అనుకుంది బాధగా వైదేహి.

ఆ రోజంతా మనసు అదోలా ఉంది ఆమెకు.

ఆ రోజే అని ఏమిటి, పెళ్లయి కాపురానికి వచ్చినప్పటినుంచీ ఈనాటి వరకూ ఏనాడు ఆనందంగా ఉంది గనుక తను?

నవ్వటం మర్చిపోయి చాలా కాలమయింది. తనలోని స్వభావ సిద్ధమైన ఆ చురుకుతనం, ఆ మాటకారితనం, ఆ హుషారు అవన్నీ ఎక్కడికి పోయాయో ఇప్పుడు ఎంత వెతికినా దొరకటం లేదు.

చదువుకునే రోజుల్లో వైదేహి తెలివిగల పిల్లగా అందరి మెప్పునూ పొందింది. తను నడిస్తే పరుగెత్తుతున్నట్లు ఉంటుందని అనేవారు అందరూ. ఇక పరుగెత్తితే లేడిపిల్లేనట.

'మీ అమ్మాయి చాలా తెలివిగలది. చాలా యాక్టివ్' అని ఇరుగుపొరుగూ, స్నేహితులు, చుట్టాలు తండ్రితో అంటుంటే చాటు నుంచి విని మురిసిపోయేది వైదేహి.

అలాంటి వైదేహి పెళ్లయిన తర్వాత డల్‌గా తయారైంది.

ముఖంలో ఉదాసీనత, నడకలో మందకొడితనం, కళ్లల్లో నిరాశానిస్పృహలు ప్రవేశించి ఆ పిల్లేనా అని చూసేవాళ్లకు అనుమానం వచ్చేలా తయారైంది. కారణం 'పెళ్లి'తో అనుకోని మార్పు ఆమె జీవితంలో రావడం-

తన భర్త ఇంట్లో తనకు విలువ ఏమీ లేదనీ, ఓ షోకేస్ బొమ్మలా, గోడకు కొట్టిన ఓ చిత్తురువులా మాటా, పలుకూ లేకుండా పడి ఉండాలని వెళ్లిన కొద్దిరోజులకే వైదేహికి అర్థమైపోయింది.

భర్త దృష్టిలో తనకు తెలివితేటలు లేవు-

వ్యక్తిత్వం అక్కర్లేదు.

అసలు తనో మనిషే కాదు.

ఇంట్లో ఆ మూలా ఈ మూలా పడి ఉండే సామాన్లలో తనూ ఒకటి. తనను సతీష్ గుర్తించేది తన భార్యగా మాత్రమే!

తనే కాదు- అందరూ అలాగే గుర్తించాలని కోరుకుంటాడు.

ఆయనకు వంట వండి పెట్టాలి.

బట్టలు ఉతికిపెట్టాలి-

ఇంట్లోని దుమ్ము, ధూళి దులిపి ఇల్లు శుభ్రంగా సర్ది పెట్టాలి. పిల్లల్ని కనిపెట్టాలి.

భార్యగా ఇవే తను చేయాల్సిన పనులు. కానీ-

తను డిగ్రీవరకు చదువుకుంది.

చదువును మించిన తెలివితేటలు, లోకజ్ఞానం, సమయస్ఫూర్తి ఉన్నాయి తనలో. ఇంకా చదువుకోవాలని, ఇంకా జ్ఞానాన్ని సంపాదించాలని, తన జ్ఞానాన్ని సమాజానికి ఉపయోగపడేలాంటి ఉద్యోగం ఏదయినా చేయాలని ఇలా ఎన్నో కోర్కెలుండేవి.

"ముందు పెళ్లి కానీ తరువాత చూద్దాం చదువు సంగతి. రిటైర్‌మెంట్ లోపల నా బాధ్యతలు నేను తీర్చుకోవాలి" అంటూ తండ్రి ఆమెను బలవంతంగా పెళ్లిపీటల మీద కూర్చోబెట్టడంతో వైదేహి చదువు కాస్తా అటకెక్కి కూర్చుంది.

పెళ్లానికి కాలేజీ ఫీజులు కట్టి, క్లాస్‌రూమ్‌లో కూర్చోనిచ్చి, డిగ్రీలు సంపాదించుకోనివ్వడం ఏ మొగుడికీ ఇష్టముండదు గనుక ఉన్న డిగ్రీతోనే ఉద్యోగం చేసి ఆర్థికంగా తన కాళ్ల మీద తను నిలబడాలనీ, ఉద్యోగ నిర్వహణ బాధ్యతలను సిన్సియర్‌గా నిర్వహిస్తూ ఆ విధంగా కొద్దిగా నయినా సమాజానికి ఉపయోగపడాలనీ ఆశించిన తనకు అక్కడా చుక్కెదురు అయింది.

"ఇప్పుడు నువ్వు ఉద్యోగం చేసి సంపాదించాల్సిన అవసరం లేదు. నాకొచ్చే జీతం చాలు. ఇంటిపట్టున

ఉండి ఇల్లాలి బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తే చాలు'' అన్నారు ఆ మొగుడుగారు.

ఇంట్లోనయినా వైదేహికి మనశ్శాంతి, మన్నన ఉన్నాయా అంటే అవీ లేవు. అడుగడుగునా అవమా నాలే.

తను ఏ పని చేసినా సతీష్‌కు నచ్చదు. చీటికీ మాటికీ భార్య గురించి, అతడు అనే పదం 'నీకు అంత తెలివితే టలు కూడానా?' అని. అప్పుడప్పుడు టోటల్‌గా 'మీ ఆడవాళ్లకు అస్సలు బుర్ర ఉండదు' అని కూడా అంటాడు.

ఆ మధ్య సతీష్ తనేదో బిజినెస్ ప్రారంభించాలని ప్లాన్ చేశాడు. వైదేహికి బిజినెస్ లైన్ అంటే ప్రాణం! ఎంత ఆసక్తో మాటల్లో చెప్పలేదు. ఒకరోజు ముందుగదిలో అతనూ అతని పార్టనర్ కూర్చుని బిజినెస్ విషయాలు మాట్లాడుకుంటున్నారు. అక్కడికి వెళ్లాలని ఆ సంభాష ణలో తనూ పాల్పంచుకోవాలని ఎంతగానో ఉవ్విళ్లూ రింది వైదేహి. కాఫీ ఇచ్చే నెపంతో వెళ్లి అక్కడే భర్త పక్కన కూర్చుంది. వాళ్ల మాటలు వింటూ అవసరమైనప్పుడు తనూ మాట్లాడాలని, తన అభిప్రాయాలనూ చెప్పాలనీ ఆమె ఆరాటం. కానీ ఆమెకా అవకాశం ఇవ్వకుండా వెంటనే అటు వైపు తిరిగి "నీకు ఇక్కడేం పని. మేమేదో ముఖ్య విషయం మాట్లా డుకుంటుంటే వెళ్లు.. లోపలికి వెళ్లు" అన్నాడు. చిన్నబోయిన ముఖంతో, అవ మానభారంతో వైదేహి లోపలకి వెళ్లిపో తుంటే కనీసం ఆ పార్టనర్ అయినా 'అయ్యో.. అదేంటి అలా అంటావ్ ఆవి డను కూడా పార్టిసిపేట్ చెయ్యనివ్వు' అని అనలేదు. పైగా అదోలా వ్యంగ్యంగా నవ్వాడు. 'ఈ మగవాళ్లందరూ ఇంతే నేమో. పుట్టుకతోనే అలాంటి మనస్త త్వాన్ని వెంట తీసుకుని వస్తారేమో' అను కుంది వైదేహి.

పెళ్లయి కాపురానికి వచ్చి ముప్పై యేళ్లు అయింది. ఇద్దరు ఆడపిల్లలకూ పెళ్లిళ్లయి అత్తవారిళ్లకు వెళ్లిపోయారు. ఇక ఆ తర్వాత తన రొటీన్ లైఫ్‌లో.. ఆ బాధ, మానసిక వ్యథ కూడా రొటీన్ అయి పోయినాయి గనుక ఇప్పుడు అవి ప్రత్యే కంగా బాధించటం లేదు. కానీ వైదేహి ప్రస్తుత బాధంతా తన ఫ్రెండ్ పద్మజ గురించి భర్త అంత చులకనగా, అంత అసభ్యంగా మాట్లాడటం. పద్మజ పాపం భర్త చేతిలో నానా రకాల శారీరక హింసను అనుభవించి, తన ప్రాణాలకు సైతం ముప్పు వాటిల్లబోతున్న పరిస్థితిలో బిడ్డ క్షేమాన్ని, తన క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తప్పనిసరి పరిస్థితిలో ఆ ఇంటి గడప దాటి వచ్చి తనకంటూ ఓ ఇంటిని, వ్యక్తి త్వాన్ని ఏర్పరచుకుంది. తనకు జరిగిన అన్యాయం, తను అనుభవించిన చిత్రహింస మరే స్త్రీ అనుభవించకూడ దన్న సదుద్దేశంతో ప్రతిఫలం ఆశించకుండా సమాజసేవ చేస్తోంది. ఎన్నో కుటుంబాలను నిలబెడుతోంది. ఎంతో మంది స్త్రీలను హత్యల నుంచి, ఆత్మహత్యల నుంచో రక్షించి మరో బ్రతుకు మార్గాన్ని చూపిస్తోంది. నిస్వార్థంగా ఇంత సేవ చేస్తున్న పద్మజను అన్ని మాటలంటుంటే విని తను ఎలా భరించగలదు? ఈ మనిషి నోటికి తాళం ఎప్పుడు పడుతుందో, ఎలా పడుతుందో?' అని తీవ్రంగా ఆలోచిస్తోంది వైదేహి.

☆ ☆ ☆

టెలిఫోన్ మోగింది.

సతీష్ రిసీవర్ ఎత్తి 'హలో'! అన్నాడు.

"డాడీ!"

"మాధురీ..నువ్వా.. ఎలా ఉన్నావమ్మా. గొంతు ఏంటి అలా ఉంది?"

"డాడీ.." అంటూ పెద్దగా ఏడుపు వినిపించింది అవతల నుంచి. దాంతో సతీష్ కంగారుపడిపోయి "ఏంటమ్మా ఏం జరిగింది? ఎందుకేడుస్తున్నావ్?" అన్నాడు.



భర్త ఆదుర్దాగా మాట్లాడటం వినిపించి వంటింట్లో నుంచి కంగారుగా వచ్చింది వైదేహి.

"ఎవరు ఫోన్?" అంది.

"మాధురి! ఎందుకో ఏడుస్తోంది" అని భర్త అనగానే ఠక్కున కార్డ్‌లెస్ ఫోన్ చేతిలోకి తీసుకొని "మాధురీ ఏమ యిందమ్మా?" అని అడిగింది. తల్లి గొంతు వినిపించ గానే పెద్దగా ఏడుస్తూ "మమ్మీ.. ఆయన.. ఆయన ఈ రోజు నన్ను గొడ్డును బాదినట్లు బాదాడు త్వరగా వచ్చి నన్ను ఇక్కడి నుంచి తీసుకెళ్లండి మమ్మీ. నన్ను చంపే స్తాడు. లేకుంటే ఈ బాధలు పడలేక నేనే" అని మాధురి పూర్తిగా మాట్లాడకుండానే సతీష్ అందుకుంటూ "అయ్యో! అంత పని చేయకమ్మా. నేను ఇప్పుడే బయ లుదేరి వస్తాను" అన్నాడు.

"ఇంతకూ అల్లుడు ఎందుకు అలా ప్రవర్తిస్తు న్నాడు?" అంది వైదేహి ఆత్రుతగా.

"అదంతా ఫోన్‌లో ఇప్పుడు నేను చెప్పలేను మమ్మీ.

## తీరనున్న సుస్మిత కోరిక!

**అందాల భామ సుస్మితాసేన్‌కి నటిగా ఓ కోరిక వుందిట. అదేంటంటే- 'ఝాన్సీరాణి' పాత్రని పోషిం చడం. ఇన్నాళ్ల తన కలని ఇప్పుడామె నిజం చేసుకునే ప్రయత్నాల్లో వుంది. 'ఝాన్సీ కీ రాణి' సినిమాని తనే సొంతంగా నిర్మించాలని సన్నాహాలు చేస్తోంది. ఆ పాత్రంటే తనకి ఎంతో ఇష్టంట. అందుకనే ఝాన్సీ రాణి పాత్రని సుస్మితే స్వయంగా పోషిస్తుందిట. ఇలాంటి సబ్జెక్ట్‌ను జాగ్రత్తగా డీల్ చేయగల దర్శకుడి అన్వేషణలో వుంది సుస్మిత. సరైన డైరెక్టర్ దొరగ్గానే సినిమా మొదలెడుతుందిట.**

అదీగాక మీతో చెప్పినట్లు తెలిస్తే నన్ను చంపే స్తాడు"

"వద్దులే అమ్మా.. అవన్నీ తరువాత మాట్లా డుకుందాం. నువ్వు మాత్రం ఎలాంటి అఘా యిత్యం చేయకు. నేను వచ్చేస్తున్నాను" అన్నాడు సతీష్.

ఉన్నట్టుండి ఈ పిడుగుపాటు ఏమిటో అర్థం కాలేదు వాళ్లకి.

"త్వరగా బయలుదేరి వెళ్లండి మీరు. నేను కూడా రానా?" అంది వైదేహి భర్త వంక చూస్తూ ఆందోళనగా.

"వద్దులే నేను వెళతాను. ముందు మాధు రిని ఇక్కడికి తీసుకొస్తే ఏం చేయాలన్నది తరు వాత ఆలోచించవచ్చు."

"అసలు ఏం జరిగి ఉంటుందంటారు. అల్లుడు అంత రాక్షసుడిలా ఎలా ప్రవర్తించగలి గాడు? పువ్వులా పెంచుకున్న పిల్ల. చిన్నప్పుడు అయినా దాన్ని ఒక్క చెంపదెబ్బ ఏనాడూ కొట్టి

ఎరగను" అంది వైదేహి గద్గద కంఠంతో.

"ఇద్దరు పిల్లల్నీ రెండు కళ్లలా చూసుకున్నాను. నా గుండెల మీద ఆడుకున్నారు నా చిటికెన వేలు పట్టుకుని నడక నేర్చుకున్నారు. వాళ్ల కళ్లలో నలకపడితే నా ప్రాణం విలవిలలాడిపోయేది. అలాంటిది ఆ రాస్కెల్ నా బిడ్డను గొడ్డును కొట్టినట్టు కొడతాడా. కాళ్లు కడిగి నా బిడ్డను చేతుల్లో పెట్టినందుకు మంచి ప్రతిఫలం ఇచ్చాడు!" అన్నాడు సతీష్ బాధగా.

☆ ☆ ☆

సతీష్, వైదేహి కాక ఇప్పుడు ఆ ఇంట్లో పుట్టింటికి తిరిగి వచ్చిన మాధురి కూడా ఉంది. సర్వస్వాన్నీ కోల్పోయిన దానిలా దీనంగా, మోడుపోయిన చెట్టులా కూతురు నట్టింట తిరుగుతుంటే కడుపు తరుక్కుపోతోంది ఆ తల్లిదండ్రులకు. పెళ్లి చేసుకున్న తర్వాత నువ్వంటే నాకిష్టం లేదనీ, పెద్దలు నిన్ను నాకిచ్చి బలవంతంగా పెళ్లిచేశారని, నువ్వు వెళ్లిపోతే నేను మరో పెళ్లి చేసుకుంటానని రోజూ హింసించడం మొదలుపెట్టాడట అల్లుడు. పెళ్లంటే ఆషామాషీ వ్యవహారం అనుకున్నాడు కాబోలు నా కూతురి జీవితంతో ఆటలాడుకోవడం అంటే నిప్పుతో చెలగాటమాడటమే అని వాడికి తెలియదు కాబోలు అనుకున్నాడు సతీష్ మనసులో. భర్త మనసులోని ఆలోచనను కనిపెట్టిన దానిలా "ఆవేశకావేషాలు, గొడవలు లేకుండా ఈ సమస్య తేలిగ్గా పరిష్కారం అయ్యే మార్గం చూడండి. అలా పని కాకుంటే ఏం చేయాలన్నది తర్వాత ఆలోచించవచ్చు" అంటూ భర్తను శాంతపరిచే ప్రయత్నం చేసింది వైదేహి.

"నాకు ప్రస్తుతానికి ఒకటే మార్గం కనబడుతోంది" అన్నాడు సతీష్.

"ఏంటది?" అడిగింది వైదేహి.

"మీ ఫ్రెండ్ పద్మజ దగ్గరికి వెళ్లి ఏం చేయాలో సలహా అడగటం. కూలిపోయిన ఎన్నో కాపురాలను పునరుద్ధరించి ఎన్నో జీవితాలను మళ్లీ నిలబెడుతూ ఏదో సంస్థ ద్వారా సమాజ సేవ చేస్తోందని చెపుతూ ఉంటావు కదా. ఒకసారి వెళ్లి ఆమెను కలిసి రాకూడదూ నువ్వు. ఏం చేయాలో, ఎలా చేయాలో కాస్త చెబుతుందేమో" అన్నాడు సతీష్ లోగొంతుతో చెప్పలేక చెబుతున్నట్లుగా ఒక్కొక్క మాటనీ అతికష్టం మీద పలుకుతూ.

ఆశ్చర్యపోయింది వైదేహి. పద్మజ పేరెత్తితేనే మండిపడే మనిషి. ఆమెను బరితెగించిందనీ, చెడిపోయిన ఆడదనీ, గద్దరిదనీ నానా మాటలూ అన్న మనిషి ఇప్పుడు తన కూతురికి అదే తరహా కష్టం



వచ్చేసరికి ఆమెను ఆశ్రయించమంటున్నాడు. ఇతరులకు దెబ్బ తగిలి నొప్పి పుట్టినప్పుడు మనకు ఇసుమంతయినా బాధ ఉండదు. ఆ దెబ్బ మనకే తగిలినప్పుడు అప్పుడు తెలుస్తుంది ఆ నొప్పి ఎలా ఉంటుందో. అప్పుడు కానీ మనిషికి తన కళ్ల తెరుచుకుని వాస్తవం కళ్లకు కనిపించదేమో' అనుకుంది వైదేహి.

"ఏంటి ఆలోచిస్తున్నావ్?"

"పద్మజను నేను ఫేస్ చేయలేను. నన్ను క్షమించండి"

"ఆమెను నువ్వేమీ అనలేదుగా. నేనే అన్నాను. పైగా నువ్వు నా మాటల్ని ఖండించి ఆమెను సమర్థించావు కూడా"

"అయినా సరే. నేను వెళ్లలేను. ఆమెను కలవద్దని మీరు ఆజ్ఞాపించినప్పుడే ఇక ఆమెతో స్నేహాన్ని తుంచుకోవాలని అనుకున్నాను నేను. నేను అలా అనుకున్నది కేవలం మీ ఆజ్ఞను శిరసా వహించటానికి కాదు ఎదురుగా కూర్చుని తన ముఖం చూస్తుంటే మీరు ఆమెనుద్దేశించి అన్న మాటలన్నీ నా చెవుల్లో మారుమోగుతూ ఉంటాయి. అపరాధ భావంతో నేను ఆమె కళ్లల్లోకి చూస్తూ మాట్లాడలేను. అలా అని ఆమె ముందు మీ సంకుచిత్వాన్ని బయటపెట్టి మిమ్మల్ని ఓ సంస్కారం లేని మగాడిగా ఆమె దృష్టిలో పడనివ్వలేను. అందుకే నేను ఇక తనను కలుసుకోదలచుకోలేదు. ఇప్పుడు నా అవసరం కోసం వెళ్లి కలిసి ఊసరవెల్లిని కాలేను" అంది వైదేహి ఖచ్చితంగా. భార్య మాటలు విని మౌనంగా ఉండిపోయాడు సతీష్.

వైదేహి ఆ మౌనం వెనక భాషను, భావాన్ని ఎంత అర్థం చేసుకోవాలని ప్రయత్నించినా అర్థం చేసుకోలేకపోయింది. భర్త అలా ఏదో ఆలోచిస్తూ మౌనంగా ఉండే బదులు 'వెళ్లమని' తనను బలవంతపెట్టడమో, తిట్టడమో చేస్తే బాగుండునని అనిపించింది కానీ అలా జరగలేదు.

☆ ☆ ☆

"నమస్కారమండీ!" 'స్త్రీశక్తి' ఆఫీసు ముందు నిల్చుని పద్మజనుద్దేశించి అన్నాడు సతీష్.

ఎదురుగా తన స్నేహితురాలి భర్త సతీష్‌ను చూసి మొదట ఆశ్చర్యపడి, తర్వాత "రండి! రండి! వైదేహి కూడా వచ్చిందా?" అంది పద్మజ.

"లేదు. నేనొక్కడినే వచ్చాను"

"కూర్చోండి. మొట్టమొదటిసారి మా ఆఫీసుకు వచ్చారు ఏం తీసుకుంటారు చెప్పండి..కాఫీ, టీ, కూల్‌డ్రింక్?"

"ఇప్పుడేమీ వద్దు..మీతో కొంచెం మాట్లాడాలని వచ్చాను" అన్నాడు.

"చెప్పండి!"

"బాధితులైన స్త్రీలకు మీ సంస్థ సహాయ సహకారాలు అందిస్తోందని తెలిసి వచ్చాను. నిజానికి నాతో వైదేహి కూడా రావాల్సింది కానీ తను చాలా అప్‌సెట్ అయి ఉంది"

"ఏం జరిగింది.. ఇప్పుడు ఎవరికి మా హెల్ప్

## భూమిక బాయ్‌ఫ్రెండ్!

***బక్కపల్చ భామ భూమికకి బాయ్‌ఫ్రెండ్ వున్నాడన్న సంగతి ఆ నోటా ఈ నోటా పాపులర్ అయింది కానీ ఆమె తనంతట తానుగా ఈమధ్యనే సెలవిచ్చేసింది. 'అవును. నేను భరత్ ఠాకూర్‌ని ప్రేమిస్తున్నాను. నేనంటే అతనికి ఎంతో ప్రేమ, అభిమానం ఎట్సెట్రా ఎట్సెట్రా.. నా మీద ఎలాంటి ఆంక్షలూ విధించడు. నా ఇష్టాఇష్టాలు నావే. మరి అలాంటి మనిషిని నేను ఇష్టపడడంలో తప్పేం వుంది?' అంటోంది భూమిక. బానే వుంది. మరి పెళ్లి సంగతి చెప్పలేదు!***

కావాలి?" ఆ మాటలంటున్నప్పుడు పద్మజ కంఠంలో ఎలాంటి ఆత్రుత లేకుండా ఓ రకమైన కూల్‌నెస్ కనిపించింది.

ఆమె ముఖంలో, జ్ఞానకాంతి ఆమె కళ్లల్లోనూ కనిపించి అప్పటికప్పుడు గౌరవభావం పెరగటమే కాదు 'స్త్రీ ఇంత ఎదిగిందా?' అనిపించింది సతీష్‌కు. కుర్చీలో ఠీవీగా ఆమె కూర్చున్న తీరు, ప్రతి మాటను స్పష్టంగా గంభీరమైన కంఠంతో ఆమె ఉచ్ఛరిస్తున్న తీరు అతన్ని కట్టిపడేశాయి. పద్మజ గురించి వైదేహి పదే పదే చెబుతున్నా తను నమ్మలేదు. బహుశ 'ఆడది' అన్న చులకన భావం వల్ల కావచ్చు.

ఇప్పుడు తన కూతురి సమస్యకు పరిష్కారం వెతుక్కుంటూ ఆమెనే ఆశ్రయించాడు. 'తన కూతురూ ఆడదే' అని అప్పుడు ఎందుకు అనిపించలేదో మరి? తలవంచుకుని -చెప్పలేక చెబుతున్నట్లుగా మెల్లిగా వచ్చిన పని చెప్పటం మొదలుపెట్టాడు సతీష్.

"మా చిన్న అమ్మాయి మాధురి మీకు తెలుసు కదా. అది కష్టాల్లో ఉంది. దాని భర్త దానిని తిడుతున్నాడని కొడుతున్నాడని ఏడుస్తూ ఫోన్ చేసింది. త్వరగా వచ్చి తీసుకెళ్లమని లేకుంటే ఇక్కడ హత్యే, ఆత్మహత్యే జరిగిపోతుందనీ అంటే మొన్న నేను దాన్ని తీసుకొచ్చేశాను. రేపు అల్లుడి దగ్గరకు వెళ్లి మాట్లాడాలని నిర్ణయించుకుని, ఈలోగా మిమ్మల్ని కలిసి ఈ సమస్యను ఎలా డీల్ చేస్తే బాగుంటుందో ఒకసారి అడుగుదామని వచ్చాను. ఎంతోమందికి కౌన్సిలింగ్ ఇచ్చారని, నయానా భయాన చెప్పి, అవసరమైతే కోర్టుకీడ్చి మీరు కాపురాలను నిలబెట్టారని, ఎందరో బాధితులకు నరక కూపాల్లాంటి కాపురాల నుంచి విముక్తి కలిగించారనీ విన్నాను. పేపర్లో చదివాను. వైదేహి నోట కూడా మీ ప్రశంసలను విని నేను చాలా ఇం..ఇంప్రెస్ అయ్యాను" ఆ ఆఖరి మాటలను అంటున్నప్పుడు సతీష్ నాలుక తడబడింది, ముఖం మ్లానమయింది.


ఒక్క నిముషం ఏదో సీరియస్‌గా ఆలోచించింది పద్మజ.

తరువాత "సతీష్‌గారూ! మీరు మీ అల్లుడి దగ్గరకి వెళ్లాల్సిన అవసరం లేదు. తన ఫోన్ నెంబర్ నాకివ్వండి చాలు. నేను మాట్లాడతాను. అవసరమనుకుంటే నేనే వెళతాను. రేపు ఒకసారి నేను మీ ఇంటికి వచ్చి మాధురితో కూడా మాట్లాడతాను. ఈ సమస్యను పరిష్కరించే పూచీ నాది. మీరు నిశ్చింతగా ఉండండి. మాధురి సుఖంగా, సంతోషంగా ఉండేలా నేను చేస్తాను" అంది పద్మజ.

ఇంత సీరియస్ విషయాన్ని పద్మజ అంత తేలికగా చేసి చెప్పటం వెనుక ఉన్న తన ప్లాన్ ఏంటో అర్థంగాక అలాగే చూస్తుండిపోయాడు సతీష్.

"మన దేశం అనుకున్నంతగా అభివృద్ధి చెందకపోవటానికి కారణం ఏమిటో తెల్సా సతీష్‌గారూ! స్త్రీశక్తిని, స్త్రీ తెలివితేటలను, ఆమె సిన్సియారిటీని, ఆమె అంకితభావాన్ని ఈ దేశం సరిగా ఉపయోగించుకోకపోవటం వల్లనే. మగ, ఆడ అన్న భేద భావాలు చూపించకుండా అంతా మనుషులం అని అనుకోగలిగేంతవరకు ఈ దేశం బాగుపడదు. మీకు ఓ చిన్న ఉదాహరణ నా జీవితం గురించే చెబుతాను. నేను చిన్నప్పటి నుంచీ చాలా యాంబిషియస్. ఎప్పుడూ ఏదో వండర్స్ చెయ్యాలన్నంతగా తపించిపోయేదాన్ని. మా ఆయన మాత్రం 'నువ్వు ఏమీ చేయొద్దు. నా ఇల్లాలిగా ఇంటిపట్టున ఉండు' అని శాసించాడు. నా తెలివితేటలు నా శక్తి సామర్థ్యాలు ఎవరికీ ఉపయోగపడకుండా వృధా అయిపోతున్న భావం కలిగేది. నా భర్త పురుషాహంకారం, నన్ను ఎదగకుండా చేయాలన్న ఆయన ఆరాటం నాకు పెద్ద ఆటంకాలుగా ఉండేవి. వాటికి తోడు 'నేను మగవాడిని' అని మరింత చాటుకోవడం కోసం దురలవాట్లెన్నో చేసుకున్నాడు. తన మాట నెగ్గడం లేదన్న కోపం, కసితో నన్ను నోటికొచ్చినట్లు తిట్టడం, కొట్టడం చేశాడు. దాంతో ఆత్మాభిమానం చంపుకుని ఆ ఇంట్లో ఉండలేక బయటికి వచ్చేశాను. తాగి, పశువులా ప్రవర్తించేవాడి సమక్షంలో నా ఉనికికే ప్రమాదం ఏనాటికైనా అనిపించి బయటికి వచ్చి నాకంటూ ఒక జీవితాన్ని ఏర్పాటు చేసుకుంటూ వచ్చాను. ఇప్పుడు ఒక లాబ్‌లో నేను సీనియర్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్నాను. అనుకున్నట్టుగానే అక్కడ వండర్స్ చేస్తున్నాను. 'ఆడదానివి- నీకేం తెలివితేటలు ఏడిశాయ్' అని మా వారితో ఈసడించబడిన నేను 'మా లాబ్‌కి నువ్వు ఓ ఎసెట్' అని మా బాస్‌తో ప్రశంసలందుకుంటున్నాను. భర్తను వదిలేసి వచ్చిన స్త్రీని చిన్నచూపు చూసే రోజులు పోయాయి సతీష్‌గారూ! నాలుగు పన్లమీద నిరంతరం తిరిగే స్త్రీని 'తిరుగుబోత'ని శంకించే రోజులు కూడా కావు ఇవి. స్త్రీ ఎదుగుదలను చూసి ఓర్వలేని ఏ కొద్దిమందో తప్ప ఎక్కువ శాతం ఆమె ఆత్మాభిమానాన్ని, ధైర్యాన్ని మెచ్చుకుంటున్నారు. మిగిలిన శాతంలో కూడా అవగాహన తేవటానికే నేను ఈ సహాయ సంస్థను పెట్టి ఆ విధంగా ఆ నలుగురికీ, ఈ సమాజానికీ సేవ చేస్తున్నాను.

బాధితులను ఆదుకోవటం, శిథిల జీవితాలను పునరుద్ధరించటం ఇవే కాదు మా సంస్థ ముఖ్య ఉద్దేశాలు. స్త్రీశక్తిని నిర్వీర్యం కాకుండా చేయడం, అది ఏ రంగంలో ఏ విధంగా ఈ సమాజానికి, ఈ దేశానికి పనికొస్తే ఆ విధంగా ఉపయోగించుకోవడం ఇవి కూడా మా సంస్థ లక్ష్యాలే. కేవలం ఆడదై పుట్టినందుకు ఆమె బయటి ప్రపంచానికి ఎక్స్‌పోజ్ కాకుండా నత్తగుల్లలా తన ఇంట్లోనే ముడుచుకొని కూర్చోవాలా. పరిపూర్ణ మనిషిగా విశిష్ట వ్యక్తిత్వంతో నలుగురి ముందూ తలెత్తుకొని ఆమెందుకు తిరగకూడదు? అన్నవే మా సంస్థ ఈ పురుషాధిక్య సమాజాన్ని వేస్తున్న సూటి ప్రశ్నలు" అని పద్మజ గుక్క తిప్పుకోకుండా ఆవేశం, ఆవేదన కలగలసిన కంఠంతో మాట్లాడుతుంటే ఆ ప్రశ్నలన్నీ తనకే వేసినట్లు సమాధానం చెప్పలేక తను తెల్లముఖం వేస్తున్నట్టు అనిపించి సిగ్గుతో అక్కడి నుంచి లేచాడు సతీష్.



ఆమె వ్యక్తిత్వం ముందు తనకు తాను మరుగుజ్జుగా కనిపించటంతో ఇంకా అక్కడ ఉండలేకపోయాడు. 'మాధురి గురించి మీరు ఇక దిగులు పడకండి' అంది పద్మజ గుమ్మం వరకూ వచ్చి సాగనంపుతూ ఆ నొప్పి మర్చిపోయి ఎంతో సేపయింది సతీష్‌కు. ఒక్క పద్మజ వ్యక్తిత్వం తప్ప అతనికి మరేవీ కనిపించడం లేదు ఇప్పుడు.

☆

## కారు కొట్టేసిన కొత్తభామ

**రామ్‌గోపాల్ వర్మ సినిమా 'నిశ్శబ్ద్' ద్వారా పరిచయం అవుతున్న కొత్త భామ జియాఖాన్ ఆ సినిమా రిలీజ్ కాకముందే కారుని గిఫ్ట్‌గా కొట్టేసింది. ఆమె వర్క్‌కి మెచ్చిన వర్మ దాదాపు 20 లక్షల ఖరీదైన హోండా అకార్డ్ కారుని జియాకి బహుమతిగా ఇచ్చాట్ట. బాలీవుడ్ ఇది టాకాఫ్ ది ఇండస్ట్రీ అయింది. గతంలో ఊర్మిళ, అంత్రా, నిషా కొఠారి లాంటి భామలకి స్టార్‌డమ్‌ని అందించిన వర్మ సినిమాతో బాలీవుడ్‌లోకి వస్తోన్న జియాఖాన్‌కి ఇంకెంత క్రేజ్ వస్తుందో త్వరలోనే తెలుస్తుంది.**